# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 10 జూలై 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 346

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు






# నమ్మి ఓట్లేస్తే..

# సీమకు నీళ్ల తరలిస్తారా

వరద జలాలను తీసుకెళ్తున్నామని ఏపీ సీఎం అంటున్నారు. ఎవరికెంత వాటానో లెక్క తేల్చుకున్న తరువాత తొలుత మేం ప్రాజెక్టులు కట్టుకుంటాం. ఆ తరువాతే దిగువన మీరు కట్టుకోవాలి. ఎవరు ఏ ప్రాజెక్టులు కట్టాలనుకుంటున్నారో.. గోదావరి బోర్డు వద్ద కూర్చుని మాట్లాడుకుందాం.

- ●నీటి వాటాలపైమీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
- ●అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- ●నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- ●మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

హైదరాబాద్:తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే

- మిగతా 2వ పేజీలో

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ




### మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు ఛైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు ఛైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.



## కేంద్రం తీరుపై కన్నెర్ర చేసిన "కార్మికలోకం"

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో నిరసన.

**హైదరాబాద్, జులై 9:**

పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరుపై కార్మికలోకం సార్వత్రిక దేశ వ్యాప్త సమ్మెతో గర్జించించింది. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పుకనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ సమ్మెలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ లోనూ పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీ ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని ఐక్య

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ప్రదర్శనలు, ధర్నాలు, బహిరంగ సభలతో నిరసన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.




# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

### వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు

### కాలి బూడిదై ఉంటారని వెల్లడి..


### కుటుంబాలకు సమాచారం

# నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా

- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్:** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో



సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం

### వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు

### 9మంది మృతి..పలువురికి గాయాలు

నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి.




# జగన్‌తో కలసి తెలంగాణకు మరణ-శాసనం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.







## ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం

### రాజకీయాల నుంచి తప్పకున్నాక అదే నా ప్రాధాన్యం

హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు




## నమీబియా పర్యటనలో మోడీ

### ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

వేగుచుక్క

# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ధర్నా



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 9:**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నగరంలోని గాంధీ చౌక్ లోని సంచార్భవన్ ఎదుట బిఎస్ఎన్ఎల్ లో నాణ్యమైన 4జి, 5జి సర్వీసులు వెంటనే ప్రారంభించాలని, మూడో వేతన సవరణ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వెంటనే చేయాలని, అలాగే రిటైర్ ఉద్యోగులకు పెన్షన్ సవరణ చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, అలాగే వారిని రెగ్యులరైజ్ చేయాలని, అనే ప్రధాన డిమాండ్లతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ అండ్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ , మరియు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. ఈ సమ్మెకు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ,మరియు జిల్లా అధ్యక్షులు, ఈవిల్ నారాయణ, సాయిలు నాయకత్వం వహించారు.
సమ్మెను ఉద్దేశించి ఆలిండియా బిఎస్ఎన్ఎల్ అండ్ డాట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై. సాయన్న మాట్లాడుతూ, ఉద్యోగులు పెన్షనర్లు కలిసి బిఎస్ఎన్ఎల్ సమస్యను రక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మదన్మోహన్, డివిజనల్ అధ్యక్షులు హనుమాన్లు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబా గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు హమీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం



**హైదరాబాద్:** గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం
ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో.

రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు

## ప్రియాంకతో డికె శివకుమార్ భేటీ



న్యూఢిల్లీ:సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగుతున్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు ఆయన మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. ఐదేళ్ల పాటు- తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఈ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించీ జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఇరువురూ బహిరంగంగా చెబుతున్నప్పటికీ పార్టీ వర్గాల్లో మాత్రం రొటేషనల్ చీఫ్ మినిస్టర్ ఒప్పందంపై ఎడతెగని చర్చ ఇప్పటికీ జరుగుతూనే ఉంది.

# నమ్మి ఓట్లేస్తే.. సీమకు నీళ్ల తరలిస్తారా



రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం



అమరావతి: రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాకటలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్ధమని అన్నారు. బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు.

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది



హైదరాబాద్: సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు
వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు.

# నమిబియా పర్యటనలో మోడీ



న్యూఢిల్లీ: నమిబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమిబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమిబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమిబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం

న్యూఢిల్లీ: రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం

అహ్మదాబాద్: గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు.

వేగుచుక్క

# మోడీ సర్కారు తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం.

**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్.**
**సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ సభ నిర్వహించిన కార్మిక సంఘాలు..**




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 9**

: కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ లు అధ్యక్షత వహించారు. ఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి.భూమయ్య లు మాట్లాడుతూ, సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత
కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య లు సంఘీభావం తెలిపి మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం.వెంకన్న, రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 9:**




బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బీఎల్ టియూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా బుధవారం నగరంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్, ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ, డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక రక్షణ చట్టాలను, మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ,విదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసం రద్దు చేసిందని అన్నారు. మోదీ ప్రభుత్వం చెప్పేది సబకా వికాస్ సబకా సాత్ కానీ ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్నది మాత్రం అంబానీ, ఆదాని ఇతర విదేశీ కార్పోరేట్ కంపెనీల వికాసించే విధానాలను అనుసరిస్తున్నదని ఆరోపించారు. భారత బహుజన కార్మిక వర్గాన్ని గుత్తా పెట్టుబడిదారలకు కట్టు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు.
బహుజన లెఫ్ట్ మహిళా
సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆధిపత్య దోపిడి ఆర్థిక విధానాల వల్ల బహుజన శ్రామిక మహిళల శ్రమ దోపిడి తోపాటు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# సమాజ శ్రేయస్సు కోరే లక్ష్యాలతో జీవించాలి.



**సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ లక్ష్మీనారాయణ.**
**తేజస్వి తిరునగరి రచించిన "ఫర్స్యూట్ ఆఫ్ హ్యాపినెస్" పుస్తకం ఆవిష్కరణ.**

**వేగుచుక్క న్యూస్:**

సమాజ శ్రేయస్సు కోరే లక్ష్యాలతో జీవించాలనీ సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ. లక్ష్మీనారాయణ అన్నారు. నిజామాబాదు నగరానికి చెందిన తేజస్వి తిరునగరి రచించిన ఫర్స్యూట్ ఆఫ్ హ్యాపినెస్ అనే పుస్తకాన్నిసీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ. లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. వర్నిలోని మల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ లో బుధవారం జరిగిన పుస్తక ఆవిష్కరణోత్సవ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే లక్ష్యాలతో జీవించడమే నిజమైన ఆనందమని అన్నారు. పరస్పర సహకారం, సేవా దృక్పథం, జీవన నైతికతతో కూడిన మార్గం మనల్ని లోతైన ఆనందానికి తీసుకుపోతుం దన్నారు. తేజస్వి తిరునగరి చిన్న వయసులోనే ఇలా ఓ అద్భుతమైన విషయాన్ని పుస్తక రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆమె రచనలో కనిపించే దృష్టి కోణం, సామాజిక స్పృహ ప్రతి పాఠకునికీ మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. రచయిత్రి తేజస్వి మాట్లాడుతూ, వస్తువుల వల్ల వచ్చే ఆనందం తాత్కాలికం, కానీ ఒక మంచి పనిని చేసి వచ్చే సంతృప్తి శాశ్వతం అని నిజమైన ఆనందం కావాలి అనుకునే వారికి తన పుస్తకం ఒక దిక్సూచి అని అన్నారు. మల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ యాజమాన్యం అనంత జనార్ధన్, పాఠశాల డైరెక్టర్ తులసి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తిరునగరి శ్రీహరి, మాదం మహిపాల్ ధర్మరెడ్డి, ప్రసన్న వీణరాణి, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి.

**మీడియా రంగంలో పెట్టుబడిదారుల ఎంట్రీతో తీవ్ర నష్టం.**
**జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలి.**
**టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య.**
**హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలనీ పిలుపు.**




**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్, జులై 9:**

హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల రద్దుకి నిరసనగా కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సమ్మె కు సంఘీభావం గా బుధవారం హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ యు జే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలోముఖ్య అతిథి మామిడి సోమయ్య మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టు చట్టం అమలులో ఉందనీ, దాన్ని రద్దు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదని మామిడి సోమయ్య అన్నారు. మీడియాలో కార్పొరేట్లు ఎంటర్ అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారని బసవ పున్నయ్య అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు కూడా అమలు కావటం లేదన్నారు. ప్రజాసమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ యు జే అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జర్నలిస్టు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఉపాధ్యక్షులు పి. ఆనందం, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఇ.చంద్ర శేఖర్, సలీమా, గంద్ర నవీన్, హెచ్ యు జే కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నాగవాణి, మధుకర్, విజయ, మాధవ రెడ్డి, కాలేబ్, వీరేశ్,వెంకట స్వామీ, సీనియర్ జర్నలిస్టులు రత్నాకర్ సురేష్,భాస్కర్, శశికళ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె.

**- కామారెడ్డిలో ర్యాలీ,బహిరంగ సభ.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 9:**






కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. సభకి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ, కేంద్రలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, దానిలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికులను, ఉద్యోగులను ప్రభుత్వానికి యాజమాన్యానికి బానిసలుగా మార్చేందుకు ఈ కోడ్ లను తెచ్చారని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు రోజువారి పని దినం 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి రోజు పది గంటలు కార్మికులతో పని చేయించాలని చూస్తున్నారని, ఇది పూర్తిగా కార్మికుల హక్కులు కాలరాయటమే అని అన్నారు. వెంటనే 8 గంటల పని దినాన్ని కార్మికులకు కొనసాగించాలని, అదేవిధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాంకింగ్, రైల్వేస్, ఎల్ఐసి లను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ కె. చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజనర్సు, దీవెన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబాయ్, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజశ్రీ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల నర్సు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు లు కిష్ట గౌడ్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం, చంద్రమౌళి, మెడికల్ రిప్స్ నాయకులు రవీంద్రాచారి, ప్రేమ్, పెన్షనర్స్ అసోసియేషన్ విజయరామరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 9:**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టంగా పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి జిల్లాలోని అన్ని డివిజన్ మరియు మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున చిత్తడి వాతావరణంలో సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది వ్యాధులను వ్యాపింప చేస్తాయని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే పాటించి ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రాంతాలైన మాచారెడ్డి, అన్నారం ప్రాంతాలలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రెగ్యులర్గా ఫాగింగ్ చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, నీరు నిలువ ఉండకుండా గుంతలను పూడ్చాలని అన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలలో ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. అపరిశుభ్రమైన త్రాగునీరు వలన డయేరియా లాంటి కేసులో వస్తాయి కాబట్టి త్రాగునీటి ట్యాంకులను క్లోరిన్ తో శుభ్రం చేయాలన్నారు. దోమల వలన డేంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలుతాయి కాబట్టి దోమలు కుట్టకుండా దోమతెరలు వాడేలా ప్రజలకు సూచించాలన్నారు. అన్ని ఆస్పత్రుల్లో వర్షాకాలంలో సాధారణంగా ప్రభావం చూపే జ్వరం, దగ్గు, జలుబు తదితర వ్యాధులకు మందులతో పాటు అత్యవసర మందులు, పాము కాటు, కుక్కకాటు మందులను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలో 29 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, వర్షాలు కూడా కురుస్తున్నందున ఆలస్యం చేయకుండా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
పది, పదిహేను రోజుల్లోగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటు టకు చర్యలు తీసుకొని నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షం నీటి సంరక్షణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిపిఓ మురళి, డిఏఓ తిరుమల ప్రసాద్, డిఇఓ రాజు, పిడి హౌసింగ్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూలై 9:**




ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎబివిపి నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. దేశం కోసం జాతీయవాద యువకులను తయారుచేయడం, జాతీయ పునర్నిర్మాణం ధ్యేయంగా ఏబీవీపీ ఆవిర్భవించి 77 వసంతాలు పూర్తి చేసుకొని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈరోజు వరల్డ్ నెంబర్వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఎదగడం జరిగిందన్నారు. దేశంలో అన్ని కళాశాలలో విశ్వవిద్యాలయంలో విస్తరించి, పేద, గ్రామీణ విద్యార్థుల గొంతుకగా ఏబీవీపీ నిలుస్తుందనీ పేర్కొన్నారు. ఈ దేశంలో జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించినటువంటి ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని, జాయిన్ ఇండియన్ ఆర్మీ ఇఫ్ నాట్ స్టూడెంట్ ఆర్మీ అనే మోటోతో నేటి యువతకు ఆర్మీలో చేరే అవకాశం కోల్పోతే విద్యార్థి సంస్థ ఆర్మీ అయినా ఏబీవీపీలో చేరి దేశ సేవలో నిమగ్నం కావాలని యువతకు పిలుపునిస్తుంది అన్నారు. ఇందూరు విభాగ్ కన్వీనర్
కైరి శశిధర్ మాట్లాడుతూ,
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా నా రక్తం నా తెలంగాణ, హరిత తెలంగాణ, రణభేరి మరియు తెలంగాణ సాధన కోసం మహాపాదయాత్ర చేపట్టి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. ఈ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల,
గురుకులాలలో పక్కాభవనాలు, విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వంజరి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

**- టీయూ వైస్ ఛాన్సలర్ టి యాదగిరిరావు.**

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, జులై 9:**



తెలంగాణ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరిరావు పరిపాలన భవనాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేయగా, అధిక శాతం మంది ఉద్యోగులు సకాలంలో హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి, సంబంధిత అధికారులను హెచ్చరించారు. సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం ఆర్ట్స్ కళాశాలలో తరగతి గదులను, ల్యాబ్ లను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకున్నారు. తక్కువగా ఉన్న విభాగాల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని విభాగాధిపతులకు ఆదేశాలు జారీ చేశారు. కళాశాల తనిఖీ సమయంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల వివిధ విభాగాల విభాగాధిపతులున్నారు.



# నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంచైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టేప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.

# బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో
సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కోన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్




చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ.



# దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ- ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దథక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళి సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫెమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దథక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం


వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్‌ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా



షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి.

# సిద్ధూ కొత్త సినిమా బడాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది.
రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్

మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్‌ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.

